## దేవునికి ఎక్కడ ఆగాలో తెలుసు...కాని మన సంగతి ఏమిటి?

| Key Term |
|---|
| שַׁבָּת |
| Shabbat = Sabbath = 7th = Cease Work |

దేవుడు ఆరు దినాలలో శ్రేష్టమైన తన కార్యాలను ముగించి ఏడవదినమున విశ్రాంతి తీసికొనినట్లు ఆదికాండములోని సృష్టికథ మనకు వివరించుచున్నది. దేవుడు భూమి, ఆకాశము, వెలుగు, సమయం, జీవరాసులు, మానవులు మొదలగువాటిని సృష్టించాడు. అందునుబట్టి దేవుడు అలసిపోలేదు గాని తన సృష్టి పనిని అక్కడి వరకు ఆపాడు. ఆ పిమ్మట దేవుడు ప్రామాణికమును ఏర్పాటుచేసాడు, దానిని ఎప్పుడు ముగించాలో అనేది ఆయన ఎరిగివున్నాడు.

"దేవుడు తాను చేసిన తన పనిని ఏడవదినములోగా సంపూర్తిచేసి,
తాను చేసిన తన పనియంతటి నుండి యేడవదినమున విశ్రమించెను.
కాబట్టి ఆ ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరిచెను.
ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు
తన పని అంతటి నుండి విశ్రమించెను" (ఆదికాండము 2:2-3)

## విశ్రమించుటలో అనేక గొప్ప మేలులున్నాయి.. దేవునిప్రజలు ఎంతగానో దీవించబడ్డారు

1. **భౌతిక విశ్రాంతి** - విశ్రాంతి తీసికొనుటలో దేవుడు మాదిరిగా వున్నాడు. దేవుని స్వరూపమందు సృజింపబడిన ప్రజలు విశ్రాంతిదినాచరణ వలన ఆశీర్వదింపబడినారు. వారములో ఒకరోజు విశ్రాంతి తీసుకొనే క్రమాన్ని మనము పాటించవలసినవారమై యున్నాము. మనము తీసుకునే ఈ విశ్రాంతి మన భారాన్నిమోయుచున్న దేవునిపై ప్రతిరోజు మనము ఆధారపడుచున్నా మనటకు నిదర్శనముగా వున్నది.

2. **ఆధ్యాత్మిక విశ్రాంతి** - ప్రజలు ప్రయాసపడి భారము మోయుచున్నారని ప్రభువు గుర్తించి యున్నాడు. కాబట్టి "నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి నిస్తాను" అని ఆయన తన యొద్దకు ప్రజలను పిలుచుచున్నాడు. వచ్చినవారి ప్రాణములకు విశ్రాంతి దొరుకుతుంది. (మత్తయి 11:28-30). అంతేగాక, "మనుష్యకుమారుడు విశ్రాంతిదినమునకు ప్రభువై

యున్నాడని" (లూకా 6:5) ఆయన తన్నుగూర్చి తెలియచేసాడు. ఆయన విశ్రాంతికి ప్రభువైయున్నాడు, ఎక్కడ ఆగాలో ఆయనకు తెలుసు. 4=ఎ

3. **నిత్య విశ్రాంతి** - నిత్య కుటుంబము ఎల్లప్పుడు పరలోకపు విశ్రాంతిని అనుభవించేదిగా వుంటుంది. "ఇది దేవుని ప్రజలకు అనుగ్రహించబడిన వాగ్ధానపు విశ్రాంతి" (హెబ్రీ 4:9). ఈ విశ్రాంతిలో ప్రవేశించుట అంటే దేవుని సన్నిధిలో ప్రవేశించుట అని అర్ధము. ఆయనే మన విశ్రాంతి!

**దేవుడు ఎందుకు పనిని విరమించాడు?**

ఆదికాండము 1:31లో, దేవుడు తన పనిని చూసి అది "చాలా బావున్నదని" చెప్పి ఏడవదినమున పనికి విశ్రాంతినిచ్చాడు. దేవుడు ఎందుకు తన పనిని ఆక్కడ ఆపాడో ఒకసారి ఆలోచించు !... దేవుడు తన ఆలోచనలకు మించి పని చేసాడా? దేవుని సృజనాత్మకత అంతటితో ఆగిపోయిందా? ఎంతమాత్రము కాదు! దేవుడు తన చిత్తానుసారమైన ఉద్దేశమును నెరవేర్చుటకు కరెక్ట్‌గా అక్కడనే తన పనిని ఆపడం జరిగింది.

దేవుడు ఎక్కడైతే తన పనిని ఆపుచేసాడో అక్కడి నుండి స్త్రీ పురుషులైన మానవులు దానిని కొనసాగించి ఆయన సంపూర్ణ ఉద్ధేశమును నెరవేర్చవలసినవారైయున్నారు. దేవుడు స్త్రీ పురుషులి ద్దరిని సృష్టించుట చివరి పనైయున్నది. దేవుడు వారిని ఆధ్యాత్మికాశీర్వాదముగాను, తన స్వరూపము కలిగినవారుగాను సృజించాడు. సర్వమానవాళిపట్ల ఆయన తన హృదయములో కలిగివున్న ఉద్ధేశాన్ని సంపూర్ణమగా నెరవేర్చుటకై లొకమందు గొప్ప మార్పుతెచ్చే జట్టుగా వారిని సృజించాడు. అయితే దేవుని ప్రమాణాలలో నుండి వారు తొలిగిపోవుట వలన ఆ కార్యము ఎంత భారభరితముగా మారింది. ప్రజలు దేవుని పరిచర్యలో ప్రయాసపడకుండునట్లు కొన్ని ఎంపికలు, పద్ధతులు, సిద్ధాంతాలు ఇప్పటికి అడ్డు పడుతున్నాయి. కొన్ని కార్యక్రమాలు దేవుని పంట కోతకు పరిమితులు ఏర్పరిచాయి. మరికొన్ని కార్యకలాపాలు భక్తిహీనమైన గర్వములోనికి నడిపించాయి. మానవ సాంప్రదాయ సిద్ధాంతాలు దేవుని రాజ్య ప్రామాణికాలకు అడ్డుబండలగా నిలిచాయి.

**నీవు మరింత ముందే ఆపేస్తావా? లేక మరింత దూరం వెళ్తావా?**
**లేక సరైన విధానంలో దేవుని స్వభావ లక్షణాలను ఆదేశాలను ప్రతిఫలింపచేస్తావా?**

- నీవు దైవభక్తిగల స్త్రీలకు హద్దులు ఏర్పరిచి, కేవలం పురుషులకు మాత్రమే ద్వారం తెరచువాడవా? **(ముందుగానే ఆపివేయుట)**
- భక్తిహీనమైన పాపభూయిష్ట సంబంధాలకు ద్వారం తెరుచువాడవా? **(మరింత దూరము)**
- దైవభక్తిగల స్త్రీ పురుషలను బలపరచి, ప్రోత్సహించి వారు మరింతగా విస్తరింపబడి క్రీస్తుస్వారూప్యములో మార్చబడుటకు ద్వారం తెరుచువాడవా? **(మేలుకరమైనది)**

**ఆపివేయుట, దూరపరచుట ఈ రెండు కూడా పాపములే!**

**ముగింపు**

ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగించాలో అనేది దేవుడు ఎరిగివున్నాడు. ఆయన స్త్రీ పురుషులిద్దరిని సృజించి, వారిని ఆశీర్వదించి, వారికి పనిని అప్పగించి తన పనిని అక్కడికి ముగించాడు. స్త్రీ పురుషులిద్దరూ ఎల్లప్పుడు ఒకే రీతిలో వుండునట్లు ఆయన వారిని సృష్టించాడు. ఇట్టి జ్ఞానము సాంప్రదాయ సిద్ధాంతాలకు భిన్నముగా వుంటుంది. దేవుడెక్కడ ఆపితే అక్కడ మనం ఆగాలని ఆయన కోరుకుంటున్నాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?